# 5

# పాపం చేయుటను జయించుట

క్రైస్తవులముగా మనకు పాపాల దోషంనుండి విజయం మాత్రమే గాక పాపాలు చేయకుండా ఉండడానికి విజయం లభిస్తుంది. అది ఎంత వరకు? ఒక క్రైస్తవుడనబడినవాడు పూర్తిగా పాపాలు చేయకుండ ఉండగలడా? అది మనకు ఒక యిరుకున పడ్డ ప్రశ్నగా నిలిచి పోతుంది. క్రైస్తవుడు పాపము చేయుట సాధ్యమా?

ఈ పత్రికలోని అనేక వచనాలు ఒక క్రైస్తవుడు పాపం చేయడని, చేయలేడని చెప్పుతున్నాయి. ఈ క్రింది వచనాలను చదవండి:

> ఆయనయందు నిలిచియుండువాడెవడును పాపము చేయడు; పాపము చేయువాడెవడును ఆయనను చూడనులేదు ఎరుగనులేదు (1 యోహాను 3:6).
>
> దేవుని మూలముగా పుట్టిన ప్రతివానిలో ఆయన బీజము[1] నిలుచును గనుక వాడు పాపము చేయడు; వాడు దేవుని మూలముగా పుట్టినవాడు గనుక పాపము చేయజాలడు (1 యోహాను 3:9).
>
> దేవుని మూలముగా పుట్టియున్నవాడెవడును పాపముచేయడని యెరుగుదుము ... (1 యోహాను 5:18).

కొంత మంది ఈ మాటలను కేవలం అక్షరార్థంగానే తీసుకుంటారు. వారి నమ్మకం ఏమంటే, ఒక వ్యక్తి రక్షించబడగానే అతడు ఎప్పటికీ రక్షించబడ్డాడు అని. ఈ ఉద్దేశాన్నిబట్టి చూస్తే, ఒక క్రైస్తవుడనేవాడు తన నిత్య రక్షణ పోగొట్టుకోవడానికి పాపంచేయనే చేయడు అని అర్థం యిస్తుంది. ఈ సిద్ధాంతాన్ని ప్రోత్సహించేవాళ్ళు ఈ వచనాలను వాడుకుంటు, నిజమైన క్రైస్తవుడనేవాడు పాపం చేయడని రుజువుచేయుటకు ప్రయత్నిస్తారు. ఒక క్రైస్తవుడనబడినవాడు ఒక వేల పాపంచేస్తే ఏమౌతుంది. దానికి వారి జవాబు ఏమిటంటే, పాపం చేసినవాడు నిజంగా క్రైస్తవుడు కాదని చెప్పుటకు రుజువు అవుతుంది అని అంటారు.

అలా చెప్పటం వాస్తవంగా ఉందా! ఒక క్రైస్తవుడనబడినవాడు పాపం చేయకుండ ఉండడం సాధ్యపడుతుందా! ఈ క్రింద ఉదాహరరించబడిన ఉద్దేశాలు దీన్ని వమ్ముచేస్తాయి.

(1) ఒక క్రైస్తవుడనబడినవాడు పాపం చేయనేరడు అని చెప్పుట అనుభవపూర్వకంగా విరుద్ధమైనది. దేవుని పిల్లలమని చెప్పబడిన మనము పాపం చేస్తున్నామని ఎరిగివున్నాము. మరియు నిజముగా క్రైస్తవులైనవారు పాపం చేస్తున్నారని మనం ఎరుగుదుము. బైబిలు దినాల్లో కూడ పాపం చేయటం జరిగింది; క్రొత్త నిబంధనలో శిష్యులు కూడ పాపం చేశారు అనడానికి అనేక ఉదాహరణలున్నాయి.[2]

(2) ఇది క్రొత్త నిబంధనను అర్థరహితంగా చేస్తుంది, ఎందుచేతనంటే క్రైస్తవులు పాపం చేయకుండ ఉండడానికి ఇది హెచ్చరిక చేయటాని కోసం ఇయ్యబడింది.

(3) ఒక క్రైస్తవుడనబడినవాడు శాశ్వతంగా నశించునట్టు[3] పాపం చేయుటకు అవకాశం ఉంది అని బోధిస్తున్న బైబిల్ వాక్యాలకు యిది వ్యతిరేకమైనది. విశ్వాస భ్రష్టత్వం సంభవించు

అవకాశమును క్రొత్త నిబంధన తరచుగా తెలుపుతుంది.

ఇక పై వాక్యభాగాలను అక్షరార్థంగా గ్రాహ్యంచేసుకుంటు ఒక క్రైస్తవుడనబడినవాడు పాపం చేయనేచేయడు అనేది ఒక సమస్యగా నిలిచిపోతుందని. యోహాను తన భావాలకు విరుద్ధంగా ఉన్నాడా అను అనుమానాలకు కూడ అర్థమిస్తున్నాయి. 1 యోహాను 1:8లో అతడు యిలా అన్నాడు, “పాపములేనివారమని చెప్పుకొనినయెడల మనలను మనమే మోసపుచ్చుకొందుము; మరియు మనలో సత్యముండదు.” తర్వాత 1:10లో ఒక విషయాన్ని ప్రకటించాడు, “మనము పాపము చేయలేదని చెప్పుకొనినయెడల, ఆయనను అబద్ధికునిగా చేయువారమగుదుము; మరియు ఆయన వాక్యము మనలో ఉండదు.” క్రైస్తవులు పాపం చేస్తారు అని యోహాను చెప్తున్నాడు.

అలాంటప్పుడు, అతడు, “... ఆయనలో నిలిచివుండువాడు పాపం చేయడు” “దేవుని మూలముగా పుట్టిన ... వాడు పాపం చేయడు” మరియు “దేవుని మూలముగా పుట్టియున్నవాడెవడును పాపము చేయడని” చెప్పటం అర్థమేంటి? దాన్ని బట్టి యోహాను క్రైస్తవులు పాపం చేస్తారని చెప్తున్నాడు. ఇందును బట్టి వాస్తవ జ్ఞానం ఏమి చెప్పుతుందంటే, బహుశ యోహాను యిలాంటి భావం కల్గివున్నాడు అని తెలుపుతుంది: “... క్రైస్తవుడు ఎప్పుడును పాపం చేస్తూనే ఉండడు, అది అతని జీవిత అలవాటు కాదు.” ఇది ఈ విధంగా ఎందుకు తర్జుమా చేయబడిందంటే, దీంట్లోని క్రియలు మూడు కూడ వర్తమాన కాలాన్ని సూచిస్తున్నాయి. అది ఒక పనిచేస్తునే ఉండుట గురించి వివరిస్తుంది. ఈ వాక్య భాగం ప్రకారం అయితే పాపం చేయుట కొనసాగుతునే ఉంది. ఒక నమ్మకమైన క్రైస్తవుడు ఒక పాపాన్ని చేయటం కొనసాగించడు లేక దాన్ని తనకు ఒక అలవాటుగా మార్చుకోడు.[4] ఈ ఆలోచన ఈ మధ్య కాలంలోని అనువాదాలలో బాగా వివరించబడింది:

> ఆయనయందు నిలిచియుండని ప్రతివాడు పాపములో నిలిచియుండును (1 యోహాను 3:6; ESV).
>
> దేవుని మూలముగా పుట్టిన ప్రతివానిలో ఆయన బీజము నిలుచును గనుక వాడు పాపము చేయడు; వాడు దేవుని మూలముగా పుట్టినవాడు గనుక పాపము చేయజాలడు (1 యోహాను 3:9; ESV).
>
> దేవుని మూలముగా పుట్టియున్నవాడెవడును పాపము చేయడని యెరుగుదుము ... (1 యోహాను 5:18; ESV).[5]

క్రైస్తవులైన మనం పాపంలో కొనసాగకుండుట సాధ్యమా? మనలను ఏదైన కోరినప్పుడు, క్రీస్తు సహాయం ద్వారా మనం పాపం చేయకుండా ఉండగలం.

## క్రీస్తు మన కొరకు ఏమి చేశాడు?

ఈ పత్రికలో క్రైస్తవులు నీతియుక్తంగా ఎలా జీవించగలరో అన్న విషయం చదువుతున్నాము: 1 యోహాను 5:18 గనుక చూచినట్టయితే, “దేవుని మూలముగా పుట్టినవాడెవడును పాపము చేయడని యెరుగుదుము. దేవుని మూలముగా పుట్టినవాడు తన్ను భద్రముచేసికొనును గనుక దుష్టుడు వాని ముట్టడు.” దైవిక విధానంలో పుట్టిన యేసు మాత్రమే మనలను అలా ఉండనీయగలడు. ఆయన మనం “పాపం చేస్తూ కొనసాగకుండ

ఉండే” సామర్థ్యాన్ని అనుగ్రహించగలడు. మనం 1 యోహాను 3:8లో యేసు రావటం చూస్తాము. ఆయన వాని “అపవాది యొక్క క్రియలను నాశనం” చేయటానికి వస్తున్నట్లు చూస్తాము. ఆయన ఈ లోకంలో ప్రవేశించి, సైతాను మనలను అనేక విధాలుగా శోధించి పాపం చేయిస్తుండగా దానినుండి విజయంతో మనం బయటపడడానికి సహాయం చేయుటకు యేసు ఈ లోకములోనికి ప్రవేశించెను. తర్వాత 1 యోహాను 3:9లో అపొస్తలుడు యిలా అంటున్నాడు, “దేవుని మూలముగా పుట్టిన ప్రతివానిలో ఆయన బీజము నిలుచును.” ఆ యొక్క “బీజం” ఏమైనప్పటికి, ఆ బీజం ప్రభువు ద్వారా అనుగ్రహింపబడింది మరియు మనం పాపంలో జీవించకుండ క్రీస్తు కొరకు జీవించుటకు బలపరుస్తుంది.

ఈ వాక్య భాగాలు పాపం చేయుటపై విజయం సాధించుటకు మనం పోరాడాలని, దాన్ని జయించగలమని సూచిస్తున్నాయి. ఈ విజయాన్ని మనకై మనం పొందలేము, సాధించలేము సుమా! ఈ యొక్క విజయం మనము అనగా పాపం చేయకుండా ఉండడానికైన విజయం క్రీస్తు ద్వారానే పొందగలం. 1 యోహాను 4:4లో ఈ విధంగా వ్రాయబడివుంది, “చిన్న పిల్లలారా, మీరు దేవుని సంబంధులు; మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవానికంటె గొప్పవాడు గనుక మీరు వారిని జయించియున్నారు.” మనం ఈ లోకంను, ఈ లోకంలో ఉన్న పాపాన్ని కేవలం క్రీస్తు వలన జయించగలం, మనలో ఉన్నవాడు ఎంతో గొప్పవాడు – ఆయనే యేసు క్రీస్తు – ఈ లోకంలో మరియు ఎవరు ఆయనకు సాటిరారు.

## మనము ఏమి చేయాలి?

ఈ విషయంలో పాపం చేయుట పై విజయం సాదించాలంటే మనము దేవుని చిత్తాన్ని నెరవేర్చటానికి ఎంతో దీన మనస్సుతో సంసిద్ధులమై ప్రయాసపడాలి. మన జీవితంలోని పాపాలన్ని అధిగమించడానికి కూడ ప్రయత్నించాలి. ఈ పత్రిక అంతటిలోను యోహాను తన పాఠకులను పాపం చేయవద్దంటు బ్రతిమిలాడుతున్నాడు. వారు పాపం చేయకుండులాగున ఆయన వారికి వ్రాస్తున్నాడు (1 యోహాను 2:1). వారు వెలుగులో నడవాలని పాపపు అంధకారంలో వారు నడువకూడదని అతను ఎంతగానో ప్రోత్సహిస్తున్నాడు (1 యోహాను 1:6, 7). వారు పాపపు అనుసరణలో అలవాట్లను ప్రేమించకూడదని హెచ్చరిక చేస్తున్నాడు (1 యోహాను 2:15–17). నీతిని అనుసరించి జీవించాలని వారిని ప్రోత్సహిస్తున్నాడు (1 యోహాను 2:29). 1 యోహాను 3వ అధ్యాయంలో మనము పాపంను వదలి నీతి విధానంలో జీవించడానికి నాలుగు కారణాలు అందిస్తున్నాడు.

### మన భవిష్యత్తు నిరీక్షణనుబట్టి (3:1–3)

> మనము దేవుని పిల్లలమని పిలువబడునట్లు తండ్రి మనకెట్టి ప్రేమ ననుగ్రహించెనో చూడుడి; మనము దేవుని పిల్లలమే. ఈ హేతువుచేత లోకము మనలను ఎరుగదు, ఏలయనగా అది ఆయనను ఎరుగలేదు. ప్రియులారా, యిప్పుడు మనము దేవుని పిల్లలమై యున్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంకా ప్రత్యక్షపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయనను యున్నట్లుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము. ఆయనయందు ఈ నిరీక్షణ పెట్టుకొనిన ప్రతివాడును ఆయన పవిత్రుడై యున్నట్టుగా తన్ను పవిత్రునిగా చేసికొనును.

క్రీస్తు మరల వచ్చినప్పుడు, మనము "ఆయనవలే ఉంటాము." మనకున్న నిరీక్షణను బట్టి, మనం కూడ ఆయనవలె ఉండుటకు "పరిశుద్ధపరచుకొందుము." ఆ విధంగా చేయటంవల్ల ఆయన తిరిగి వచ్చినప్పుడు మనము ఆయన సముహంలో, సహవాసంలో అంగీకరించబడుటకు తగినవారముగా సిద్ధపరచుకొందుము.[6]

## దేవునితో మనకున్న బాంధవ్యం కారణంగా (3:4-10)

> పాపము చేయు ప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును; ఆజ్ఞాతిక్రమమే పాపము. పాపములను తీసివేయుటకై ఆయన ప్రత్యక్షమాయెనని మీకు తెలియును; ఆయనయందు పాపమేమియు లేదు. ఆయనయందు నిలిచియుండువాడెవడును పాపము చేయడు; పాపము చేయువాడెవడును ఆయనను చూడనులేదు ఎరుగనులేదు. చిన్నపిల్లలారా, యెవనిని మిమ్మును మోసపరచనీయకుడి. ఆయన నీతిమంతుడైయున్నట్టు నీతిని జరిగించు ప్రతివాడును నీతిమంతుడు. అపవాది మొదటనుండి పాపము చేయుచున్నాడు గనుక పాపము చేయువాడు అపవాది సంబంధి; అపవాది యొక్క క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను. దేవుని మూలముగా పుట్టిన ప్రతివానిలో ఆయన బీజము నిలుచును గనుక వాడు పాపముచేయడు; వాడు దేవుని మూలముగా పుట్టినవాడు గనుక పాపము చేయజాలడు. దీనినిబట్టి దేవుని పిల్లలెవరో అపవాది పిల్లలెవరో తేట పడును. నీతిని జరిగించని ప్రతివాడును, తన సహోదరుని ప్రేమింపని ప్రతివాడును దేవుని సంబంధులు కారు.

యోహాను రెండు గుంపుల ప్రజలను వారి వారి జీవిత విధానాన్ని విభజిస్తూ వివరిస్తున్నాడు. వారిలో కొందరు దేవుని పిల్లలు. వారు ఎలా జీవిస్తున్నారు? పాపం చేయుట వారి అలవాటు కాదు కాని నీతిని అనుసరిస్తారు. మరో విధంగా చెప్పాలంటే, కొందరు దుష్టుని పిల్లలుగా ఉంటున్నారు. వారు పాపాన్ని అనుసరిస్తారు. యోహాను ఒక ప్రాముఖ్యమైన విషయాన్ని తెలుపుతూ, మనము దేవుని పిల్లలమే గాని సైతాను పిల్లలం కాదు అంటున్నాడు. అందువల్ల మనం పాపం చేస్తూ ఆయనతో కొనసాగుట సాధ్యపడని విషయం. మనకు దేవునితో ఉన్న సంబంధం - మరియు మనము ఆయన పిల్లలముగా ఉన్నందున - ఎంతో నీతితో జీవిస్తూ పాపానికి దూరంగా ఉండాలి. నీతిమంతులుగా ఉన్నామని చెప్పుకొంటూ పాపంలోను జీవిస్తూ చట్ట రాహిత్యంగా జీవిచడం ఎంతో హేళణకరణంగా ఉంటుంది.

## యితరులతో మనకున్న సంబంధం కారణంగా (3:11-18)

> మనమొకని నొకడు ప్రేమింపవలెననునది మొదటనుండి మీరు వినిన వర్తమానమేగదా, మనము కయీను వంటివారమై యుండరాదు. వాడు దుష్టుని సంబంధియై తన సహోదరుని చంపెను; వాడతనిని ఎందుకు చంపెను? తన క్రియలు చెడ్డవియు తన సహోదరుని క్రియలు నీతిగలవియునై యుండెను గనుకనే గదా?
>
> సహోదరులారా, లోకము మిమ్మును ద్వేషించినయెడల ఆశ్చర్యపడకుడి. మనము సహోదరులను ప్రేమించుచున్నాము గనుక మరణములోనుండి జీవములోనికి దాటియున్నామని యెరుగుదుము. ప్రేమ లేనివాడు మరణమందు నిలిచియున్నాడు. తన సహోదరుని ద్వేషించువాడు నరహంతకుడు; ఏ నరహంతకునియందును నిత్య జీవముండదని మీరెరుగుదురు. ఆయన మన నిమిత్తము తన ప్రాణము పెట్టెను గనుక

దీనివలన ప్రేమ యెట్టిదని తెలిసికొనుచున్నాము. మనము కూడ సహోదరులనిమిత్తము మన ప్రాణములను పెట్ట బద్ధులమై యున్నాము. ఈ లోకపు జీవనోపాధిగలవాడైయుండి, తన సహోదరునికి లేమి కలుగుట చూచియు, అతనియెడల ఎంతమాత్రమును కనికరము చూపనివానియందు దేవుని ప్రేమ యేలాగు నిలుచును? చిన్న పిల్లలారా, మాటతోను నాలుకతోను కాక క్రియతోను సత్యముతోను ప్రేమింతము.

యోహాను యొక్క దృష్టిలో భయంకరమైన కారణం ఏదనగా, ప్రేమలేక పోవడమే. అతను యిలా అంటున్నాడు, మనం మన సహోదరుని ద్వేషించినయెడల మనము నరహంతకులముగా నిలిచిపోతాము! అందువల్ల, మనం మన సహోదరులను ప్రేమించుటద్వారా, పాపాన్ని ద్వేషిస్తూ నీతి కొరకు జీవిస్తాము. యితరులతో మనకున్న సంబంధమును బట్టి – మనము వారు క్రీస్తులో మన సహోదరులు, సహోదరీలు అయినందువల్ల – మనము వారిని ప్రేమిస్తూ నీతిని అనుసరిస్తున్నామన్న మాట.[7] మనం వారికి వ్యతిరేకంగా పాపం చేయటాన్ని త్రోసివేస్తున్నామన్న మాట.

### ప్రస్తుతం మనకున్నటువంటి ఆశీర్వాదాలవల్ల (3:19–24)

ఇందువలన మనము సత్యసంబంధులమని యెరుగుదుము. దేవుడు మన హృదయముకంటె అధికుడై, సమస్తమును ఎరిగియున్నాడు గనుక మన హృదయము ఏ యే విషయములలో మనయందు దోషారోపణ చేయునో ఆ యా విషయములలో ఆయన యెదుట మన హృదయములను సమ్మతి పరచుకొందము. ప్రియులారా, మన హృదయము మనయందు దోషారోపణ చేయనియెడల దేవుని యెదుట ధైర్యముగలవారమగుదుము. మరియు మనమాయన ఆజ్ఞలను గైకొనుచు ఆయన దృష్టికి యిష్టమైనవి చేయుచున్నాము గనుక, మనమేమి అడిగినను అది ఆయనవలన మనకు దొరుకును.

ఆయన ఆజ్ఞ యేదనగా – ఆయన కుమారుడైన యేసుక్రీస్తు నామమును నమ్ముకొని, ఆయన మనకు ఆజ్ఞనిచ్చిన ప్రకారముగా ఒకనినొకడు ప్రేమింపవలెననునదియే. ఆయన ఆజ్ఞలను గైకొనువాడు ఆయనయందు నిలిచియుండును, ఆయన వానియందు నిలిచియుండును; ఆయన మనయందు నిలిచియున్నాడని ఆయన మనకనుగ్రహించిన ఆత్మమూలముగా తెలిసికొనుచున్నాము.

ఈ వచనాల ద్వారా మనకు ఈ క్రిందవున్న ఆశీర్వాదాలు పొందుచున్నామని యోహాను సెలవిస్తున్నాడు:

(1) మనం దేవుని ద్వారా అంగీకరించబడినామనే ధైర్యం (21, 22 వచనాలు),
(2) మన ప్రార్థనలకు జవాబు దొరుకుతుందన్న నిశ్చయత (22 వచనం),
(3) దేవుడు మనలో నిలిచియున్నాడు అన్న వాగ్దానం (24బి వచనం),[8]
(4) **ప్రభువు** తన పిల్లలకిచ్చినటువంటి పరిశుద్ధాత్మ దేవుని నివాసం యొక్క వాగ్దానం (24బి వచనం).

దేవుని యొక్క వాగ్దానాలు మనకు ఉన్నాయి కాబట్టి మనం పాపం చేయుట మాని నీతికొరకు జీవించాలి; మరియు, యోహాను చెప్పిన రీతిగా, “ఆయన ఆజ్ఞలను గైకొంటు,” “ఆయన దృష్టికి యిష్టమైన పనులు చేయుట ద్వారా,” “ఆయన కుమారుడైన యేసు క్రీస్తునందు విశ్వాసం ఉంచి,” మరియు “ఒకరినొకరు ప్రేమించుచు” జీవించవలెను.

## ముగింపు

యేసు క్రీస్తు ద్వారా మనము పాపం చేయకుండా దానిపై విజయం పొందగలం. క్రైస్తవ జీవితమును విజయవంతంగా జీవించగలం. ఏదియేమైప్పటికి అది మనం అలా చేస్తామా లేదా అనేది ప్రభువు మీద ఆధారపడినట్లుగా కనబడదు. మనం క్రైస్తవులం అవ్వగానే నీతి నిజాయితితో జీవించడం అంత సులువుగా స్వయంచాలకంగా జరిగిపోదు. మనము దేవుని చిత్తాన్ని తెలుసుకోవటానికి, "వెలుగులో నడవడానికి" మనం ఎంతైన ప్రయత్నం చేయాలి (1 యోహాను 1:7). మనం గనుక మనవలన సాధ్యమైనంతమట్టుకు ప్రయత్నించినట్టయితే, దేవుడు మన జీవితాల్లో పాపం పై విజయాన్ని పొందటానికి సహాయం చేస్తాడు.

---

సూచనలు

[1]J. W. Roberts ప్రకారం, "ఆయన బీజం మనలో నిలిచియుంది" అనేది స్పష్టంగా లేదు అంటాడు. కొందరు "ఆయన బీజం" అంటే, "దేవుని స్వభావం" (RSV) అంటారు. క్రైస్తవులైనప్పుడు వారు దానిని ధరించుకొంటారు అని అంటారు. "బీజం" అంటే "సంతానం" అని కొందరంటారు. మరికొందరు "బీజం"ను పరిశుద్ధాత్మతో పోలుస్తారు (ఈలాంటి వ్యాఖ్యానానికి అధారం లేదు అని Roberts అంటారు). కొందరు "బీజం" దేవుని వాక్యం అని అంటారు (చూడు లూకా 8:11; 1 పేతురు 1:23). (J. W. Roberts, *The Letters of John,* The Living Word Commentary [Austin, Tex.: R. B. Sweet Co., 1968], 85.) [2]మాంత్రికుడైన సీమోను గురించిన ఉదాహరణ చూడు (అపొస్తలుల కార్యములు 8:12–24 చూడు). [3]ఉదాహరణగా చూడండి, గలతీయులకు 5:4; హెబ్రీయులకు 6:4–6; యాకోబు 5:19, 20. [4]అనేక వ్యాఖ్యాన కర్తలు దీనితో ఏకీభవిస్తారు. "మారుమనస్సు పొందని, పాప జీవితమునకు అలవాటుపడిన దానిని సూచించుటకు క్రియాపదమును వర్తమాన కాలంలో రచయిత రాసాడు" అని Thomas F. Johnson అన్నాడు. (Thomas F. Johnson, *1, 2, and 3 John,* New International Biblical Commentary [Peabody, Mass.: Hendrickson Publishers, 1993], 71; emphasis removed.) మరికొన్ని వివరాలు F. F. Bruce, *The Epistles of John: Introduction, Exposition and Notes* (N.p.: Pickering & Inglis, 1970; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 90, and Roberts, 822లో ఉన్నాయి. మూడు రకాలైన వివరణలు ఉన్నాయి – వ్యాకరణ, దైవశాస్త్రం, సమయ సందర్భం గురించినవి - Stephen S. Smalley, *1, 2, 3 John,* Word Biblical Commentary (Waco, Tex.: Word Books, 1984), 158-64లో ఉన్నాయి. [5]"దేవుని పిల్లలు పాపం చేస్తూ ఉండనేరరు … పాపంలో కొనసాగరు" అని CEV 3:9ని తర్జుమా చేసింది మరియు "దేవుని పిల్లలు పాపంలో నిలిచియుండరని మనం నిశ్చయముగా ఎరుగుదుము" అని 5:18ఎను వివరించింది. 3:6ను J. B. Phillips అనువాదం "క్రీస్తునందు జీవించువాడు పాపంలో కొనసాగడు" అని అన్నది. NIVలో "ఆయనయందు జీవించువాడు పాపమందు కొనసాగడు, పాపమందు నిలిచియుండువాడు దేవుని చూడలేదు లేక దేవుని ఎరుగలేదు" (3:6); "దేవుని మూలముగా పుట్టినవాడెవడు పాపం చేయనేరడు …" (3:9); "దేవుని మూలముగా పుట్టినవాడెవడు పాపం చేయడని మనం ఎరుగుదుము …" (5:18). [6]జరుగబోవు భవిష్యత్ సంగతులను గూర్చి 1 యోహానులో అనేక రెఫరెన్సులు బోధిస్తున్నాయి. యోహాను "చివరి గడియను" గూర్చి మాట్లాడుచున్నారు (2:18), క్రీస్తు రెండవ రాకడ గురించి కూడ (1 యోహాను 3:1, 2; 2:28), న్యాయ తీర్పు (4:17), తర్వాత మార్పు చెందనున్న ప్రపంచాన్ని గురించి. ఇంకా దానికి విభిన్నంగా, క్రైస్తవులు నిత్యం జీవిస్తున్నారు (2:17) మరియు నిత్యజీవం కలిగియున్నారు (2:25). [7]యాకోబు 2:14–17తో పోల్చి చూడు. [8]యోహాను కూడ ఈ తలంపునే మనకందిస్తున్నాడు, మనం దేవునితో సహవాసంలోవున్నామనడానికి కారణం పరిశుద్ధాత్ముడు ఋజువైయున్నాడు 4:13. ఇంతకుముందు 2:20, 27 ప్రకారం అతడు చెప్పడం బహుశా క్రైస్తవులు దేవునినుండి ప్రత్యేక అభిషేకం కల్గియున్నారనడాన్ని పరిశుద్ధాత్మను గురించి సూచిస్తున్నాడు. ఈ వాక్య భాగాలలో పరిశుద్ధాత్మ నివాసమును గురించి పరిశుద్ధాత్మ వరము అని ప్రస్తావించబడింది (చూడు రోమీయులకు 5:5; 8:13, 26; అపొస్తలుల కార్యములు 2:38; 5:32; గలతీయులకు 4:6; 2 తిమోతి 1:14). (Roberts 100-101.)

## పాపంచేత జయించబడుట

క్రైస్తవులు పాపాన్ని జయించగలరు అనే శుభ సందేశముతో పాటు, పాపమును గురించి చెడు సందేశం ఉందని యోహాను సలహాయిస్తున్నాడు. మనం జాగ్రత్త వహించనట్టయితే, పాపం ద్వారా మనం పరాజయం పొందుదుము. యోహాను యింకా యిలా అంటున్నాడు, మనం పాపమునకు, మరియు సైతానుకు బడిపోయి లొంగిపోగలం. చివరకు "అపవాది మనలను మరణానికి నడుపుతాడు" అని యోహాను తెలుపుతున్నాడు:

> తన సహోదరుడు మరణకరము కాని పాపము చేయగా ఎవడైనను చూచినయెడల అతడు వేడుకొనును; అతనిబట్టి దేవుడు మరణకరముకాని పాపము చేసినవారికి జీవము దయచేయును. మరణకరమైన పాపము కలదు. అట్టిదానిగూర్చి వేడుకొనవలెనని నేను చెప్పుటలేదు. సకల దుర్నీతియు పాపము; అయితే మరణకరము కాని పాపము కలదు (1 యోహాను 5:16, 17).

### ఒక నిర్వచనము: "మరణకరమైన పాపం" అనగా ఏమిటి?

"మరణకరమైన పాపం" అంటే ఏమిటి? మనము "వెలుగులో గనుక నడిచినట్టయితే" యేసు యొక్క రక్తము "*ప్రతి* పాపంనుండి" మనలను పవిత్రులునుగా చేయును (1 యోహాను 1:7) మరియు "మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి *సమ్తస* దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును" (1 యోహాను 1:9) అని యోహాను అంటున్నాడు. దాని ఫలితంగా, మారుమనస్సు పొందుటకు మరియు ఒప్పుకొనుటకు యిష్టపడిన ఏ పాపం "మరణకరమైన పాపం" కానేరదు.

అలాంటప్పుడు అది ఏమిటి? ఇది ఒక ప్రత్యేకమైన పాపం (అనగా నరహత్య, వ్యభిచారం, అబద్ధమాడుట) అయ్యుండక పోవచ్చు కాని ఒక వ్యక్తిని ఆ పాపములు మారుమనస్సు పొందకుండా మరియు ఒప్పుకొనకుండా చేయునటువంటి ఎలాంటి మానసిక హృదయ పరిస్థితైనా అయ్యుండొచ్చు.[1] క్రొత్త నిబంధనలో అనేక చోట్ల చెప్పబడిన హృదయ కాఠిణ్య సంఘటనలాంటి పరిస్థితులయి ఉండవచ్చు (హెబ్రీయులకు 3:12, 13). కఠిన హృదయాన్ని గురించి చెప్పబడింది లేదా వాతవేయబడిన మనసాక్షియై ఉండవచ్చు (1 తిమోతి 4:2). తర్వాత ఆత్మీయంగా పడిపోయిన దుస్థితి ఆ సమయంలో "తిరిగి మారుమనస్సు" పొందుటకు కుదరని పని (హెబ్రీయులకు 6:4–6). ఎప్పుడైన ఒక క్రైస్తవుడు అంత వరకు దిగజారాడంటే అతడు మరణ కరమైన పాపం చేసినట్లే – అతడు నిత్య నరకానికి బద్ధుడైవున్నాడు (అతడు తన వైఖరి మార్చుకునేంతవరకు, మారుమనస్సు పొందేంతవరకు).

### మరొక అణుకరణ: ఒక క్రైస్తవుడు ఈ పాపం చేయగలడా?

ఒక క్రైస్తవుడు ఈ స్థాయికి చేరుకోగలడు అని మనం ఎరిగివుండాలి. అతడు తన హృదయాన్ని కఠినపరచుకొని వాతవేయబడిన మనస్సాక్షితో జీవించగలడు. ఆ విధంగా జీవించినప్పుడు అతడు పాపాన్ని జయించలేడు గాని పాపమే అతన్ని జయించడానికి అతడు దానికి అనుమతిచ్చాడు సుమా!

ఒక క్రైస్తవునికి పాపం మీద జయం సాధించటం సాధ్యపడని విషయం ఏమికాదు.

అతడు సత్యాన్ని ఎంతో నమ్మకంగా అంటిపెట్టుకొనకపోతే దేవుని ఆజ్ఞలకు విధేయత చూప నట్టయితే, వెలుగులో నడవనట్టయితే, తన తోటి సహోదరులను ప్రేమించనట్టయితే అతడు తన పరిస్థితినుంచి పారిపోయి "మరణకరమైన పాపం" చేసిన వ్యక్తిగా నిలిచిపోతాడు సుమా!

ఇక్కడ ఈ విషయాన్ని వివరించడంలో ఒక ముగింపుకు మనం వస్తూ వివరించడానికి ఒక ఉదాహరణ దొరుకుతుంది. అది ఎలావుంటుందంటే, ఒక వ్యక్తి కొండమీద తన సైకిలు నిలిపి క్రిందకు త్రోక్కుకుంటు వెళ్ళాలని నిర్ణయించుకున్న ఒక వెర్రివానిలా ఉన్నదనిపిస్తుంది. మొదటిగా క్రిందకు వెళ్ళేటప్పుడు ప్రారంభంలో భాగానే ఉంటుందిగాని తిరిగి వెళ్ళే అవకాశమే లేదు. మొదట్లో అతను ప్రారంభించినప్పుడు ఎంతో తక్కువ వేగంతో క్రిందకు దిగుతాడు రాను రాను అతివేగంగా క్రిందకు పడిపోవలసివస్తుంది. యిక తిరుగు ముఖం పెట్టేసుకొనేది ఏది? అప్పుడతను తాను అపాయంలో ఉన్నానని తిరిగి పర్వతం మీదికి ఎక్కాలని ప్రయత్నించినప్పుడు అది కుదరని పని కాబట్టి తనకు సాధ్యపడదు, అంతేగాక అతడు అతివేగంతో క్రిందకు దూసుకొని వెళ్ళి ఒక భయంకరమైన అపాయాన్ని ఎదుర్కొని అంతమయ్యే పని జరుగుతుంది.

యిదే విధంగా, అలవాట ప్రకారం పాపం చేయటం మనం ప్రారంభిస్తే మొదట్లో కొంత ఆగిపోవడం సాధ్యపడుతుంది. కొందరు యిలా అనడం మనం వింటుంటాం. "నేను ఏదైన మానుకోవలంటే ఎప్పుడైన మానుకోగలను" అని, ఏది ఎలావున్నా, పాపం దురలవాటుగా మారిపోతుంది: పాపం చేస్తున్న కొద్దీ యింకా పాపం చేయాలనిపిస్తుంది. అతడు ఆ పాపాన్ని తరచుగా చేస్తూ రానురాను వేగాన్ని పుంజుకుంటాడు. ఒక సమయంలో ఆగి చాలా "అపాయంలో పడుతున్నాను వెంటనే వెనక్కు తిరుగాలని" ప్రయత్నిస్తాడు. కాని తిరిగి ప్రయాణం చేయలేనని అతను గ్రహిస్తాడు. అప్పుడతని మనస్సు వాత వేయబడిన మనసాక్షిగాను అతని హృదయం ఒక కఠిన హృదయముగా మారి అతడు మారుమనస్సు పొందలేని స్థాయికి దిగజారిపోతాడు! అతడు "మరణకరమైన పాపం" చేసాడు, కాని అతడు పాపమును జయించలేదు, పాపము అతనిని జయించింది.

**ముగింపు**

నీకు ఇది ఏవిధంగా వర్తిస్తుంది? యేసు క్రీస్తు ద్వారా పాపాన్ని నీవు జయించుటకు యిష్టపడుతున్నావా! లేదా పాపమే వచ్చి నిన్ను జయించడానికి యిష్టపడుతున్నావా? ఒక వేళ పాపం నీ జీవితంలో విజయం సాదించి నీ మీద పెత్తనం చలాయిస్తుంటే ఈ రోజే నీ పరిస్థితి మార్చుకో. క్రీస్తు ద్వారా అప్పగించిన ఉపదేశక్రమమునకు (రోమీయులకు 6:17, 18) నీ హృదయమునుండి లోబడినయెడల నీవు పాప క్షమాపణను పొందుదువు మరియు క్రీస్తుని నీ ప్రభువుగా చెప్పుకొందువు. క్రీస్తునందు విశ్వాసము ద్వారా, నీ పాపముల విషయమై మారుమన్సు పొంది, నీ విశ్వాసమును నోటితో ఒప్పుకొని, క్రీస్తునందు బాప్తిస్మం పొందుటద్వారా నీవు క్రైస్తవుడవగుదువు. బాప్తిస్మం ద్వారా పాపం పై పూర్తి విజయాన్ని నీవు పొందగలవు. ఒకవేళ నీవు క్రైస్తవుడవైనట్టయితే, ఆ యొక్క జారుడు స్థలంనుంచి మల్లినట్టయితే ప్రభువు దగ్గర ఒప్పుకొనుట ద్వారా తిరిగి ఆయన సహవాసంలోనికి రాగలవు. అలా చేసినట్టయితే దేవుడు "నమ్మదగినవాడు, నీతిమంతుడు" గనుక ఆయన నిన్ను క్షమించి

నడిపిస్తాడు.

నీవు గనుక “మరణకరమైన పాపం” చేసియున్నానని నీవు చింతిస్తున్నావా? నీవు చింతిస్తుంటే, నీవు మరణకరమైన పాపం చేయలేదు! దయచేసి నా మాటలను వినుము. అప్పటికి నీవు పశ్చాతాపపడి వెనుతిరుగవలసియున్నది. నరకానికి మార్గం ఎంతో దిగువలో ఉన్నది; నీవు ఏమాత్రము ఆలస్యం చేయకూడదు. రాను రాను మారుమనస్సు పొందడానికి అవకాశం లేనంతగా చేయిదాటిపోయే అవకాశం ఉన్నది. నీకు రావలసిన మార్పును ఈ రోజే పొందుము!

క్రీస్తు యేసు నీ పాపాలనుండి విజయమును నీకు అనుగ్రహిస్తాడు. ఈ అవకాశం నీదే: ఈ పాపంనుండి విజయం సాధిస్తావా లేదా ఈ పాపాలు నిన్ను జయించి నిన్ను నరకపాలు చేయటాన్ని యిష్టపడుతావా? నిర్ణయం నీదే.

---

సూచన

[1]యీలాంటి ముగింపునకు వచ్చిన వ్యాఖ్యాన కర్తలలో ఒకడు Tom L. Bright, “Difficult Passages in 1, 2, 3 John, No. III,” *Denton Lectures* (1987), 402-6; Guy N. Woods, *A Commentary on the New Testament Epistles of Peter, John, and Jude* (Nashville: Gospel Advocate Co., 1983), 319-22.